

మీ చింతలన్నింటినీ నాకు ఇవ్వండి. ఒకరి గురించి చింతించడం, మీ ఉ ద్యోగం గురించి చింతించడం లేదా దీని గురించి దాని గురించి చింతిం చడం వ్యర్థం. చింతించడం ద్వారా మీరు ఏమీ పొందలేరు. నేను కోరు కున్నది పొందుతాను అనే నమ్మకం తో ముందుకు సాగండి. ప్రతి ఒక్కరి జీవితంలో సవాళ్లు వస్తాయి, కానీ ముందుకు సాగండి మరియు చూ డండి, ప్రతిదీ సరిగ్గా జరుగుతుంది.

-గురు దేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 10 | సంచిక : 358 | శుక్రవారం | 24 అక్టోబర్ 2025 | పేజీలు : 04 వెల ౹5




## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్డినెన్స్ బిల్లు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును

మిగతా 2 లో



# ప్రజల్లోకి ఉప్పెనలా ప్రభుత్వ వైఫల్యాలు

### 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది

### నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయాన్ని లక్ష్యంగా పెట్టుకున్న బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో కేసీఆర్ ఎర్రవెల్లి ఫార్మ్‌హౌస్‌లో మంగళవారం సీనియర్ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎలాగా బయటపెట్టాలన్న దానిపై విస్తృత చర్చ జరిగింది.

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. "కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

మిగతా 2 లో




బీఆర్ఎస్‌వర్కింగ్‌ప్రెసిడెంట్‌కేటీఆర్ సమక్షంలో హెచ్‌వైసీ సల్మాన్‌ఖాన్‌పార్టీలో చేరారు. ఆయనకు కేటీఆర్‌సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, సల్మాన్ ఖాన్‌జూబ్లీహిల్స్‌ఉప ఎన్నికలో నామినేషన్‌వేయగా, అది తిరస్కరణకు గురైంది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు తాను పార్టీలో చేరినట్టు ప్రకటించారు.



## పన్నేండు గంటల్లోనే..

### పోచారం కాల్పుల కేసును ఛేదించాం

### సీపీ సుధీర్‌బాబు

పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.

.. వివరాలు 2లో

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

### తెలంగాణ ఐటీ శాఖమంత్రి శ్రీధర్‌బాబు



తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు.

02



## వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాలు

### వాతావరణశాఖ హెచ్చరిక

.. వివరాలు 2లో





04

## మహాకూటమి పోస్టర్ నుంచి రాహుల్ ఫొటో అవుట్

కూటమి తరపున సీఎం అభ్యర్థి ప్రకటన కోసం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ పోస్టర్ల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమ వుతోంది.

## కర్నూల్‌లో ప్రైవేట్ బస్సు దగ్ధం

### పలువురు ప్రయాణికులు సజీవదహనం



06

ఆంధ్ర ప్ర దేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాలో శుక్ర వారం తెల్లవారుజామున హృద య విదారక ఘోర దుర్ఘటన చోటు చేసుకుంది. తెలిసిన వివరాల మే ర కు...కర్నూలు జిల్లాలో ప్రైవేట్ బ స్సు అగ్నిప్రమాదానికి గురై బస్సు కాలిబూడిదైంది. ఈ ప్రమాదంలో పదుల సంఖ్యలో ప్రయాణికులు సజీవ దహనానికి గురైనట్లు సమా చారం అందుతోంది.



## మా సహనం పిరికితనంగా భావించొద్దు

- పోలీసులు చేయలేని పనిని భజరంగ్ దళ్ కార్యకర్తలు చేస్తే తప్పా?
- ఎంఐఎం నేతకు రివాల్వర్ ఎక్కడిది?
- రాష్ట్ర ప్రభుత్వంపై బండి సంజయ్ నిప్పులు

03



## పదో తరగతి ఫీజుల షెడ్యూల్ విడుదల

### తేదీలను ప్రకటించిన డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్

.. వివరాలు 2లో




## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

- ప్రజల సమస్యలపై గళమెత్తుతూనే ఉంటాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

03

## ఢిల్లీలో బీహార్ గ్యాంగ్‌స్టర్ల హతం



- నలుగురు గ్యాంగ్‌స్టర్స్ హతం
- మృతులంతా బీహార్ రాష్ట్రవాసులు
- నిందితులు ఎన్నికల ముందు అలజడి సృష్టించే కుట్ర పన్నినట్టు పోలీసుల వెల్లడి

03



# భారీగా గంజాయి పట్టివేత

## 908 కేజీలు స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

## రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని వెల్లడి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏ1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్/గంజాయి ట్రాన్స్‌పోర్టర్, ఏ2 షేక్ సోహైల్, ఏ3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

# ఢిల్లీలో బీహార్ గ్యాంగ్ స్టర్ల హతం

## మృతులంతా బీహార్ రాష్ట్రవాసులు

## ఎన్నికల ముందు అలజడి సృష్టించే కుట్ర పన్నినట్టు పోలీసుల వెల్లడి



**ప్రజా దీవెన, ఢిల్లీ :** ఢిల్లీలోని రోహిణి ప్రాంతం బహదూర్‌షా మార్గ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో బీహార్‌కు చెందిన నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్ స్టర్లు హతమయ్యారు. గురువారం ఉదయం ఢిల్లీ పోలీస్ క్రైం బ్రాంచ్, బీహార్ పోలీసులు సంయుక్తంగా చేసిన ఈ ఆపరేషన్‌లో బీహార్‌లోని రంజన్ పాఠక్ ముఠాకు చెందిన నలుగురు మృతి చెందారు. మృతులను రంజన్ పాఠక్(25), బీమలేశ్ మహతో(25), మనీష్ పాఠక్(33), అమన్ ఠాకూర్(21)లుగా గుర్తించారు. ఈ ముఠా బీహార్‌లో పలు హత్యలు, దోపిడీలు చేసింది. తాజాగా బీహార్ ఎన్నికల ముందు అక్కడ అలజడి సృష్టించేందుకు వారు కుట్రలు పన్నినట్లుగా పోలీసులు వెల్లడించారు. వారంతా బీహార్‌కు చెందిన సీతామర్హి ప్రాంతానికి చెందిన గ్యాంగ్ స్టర్లు కాగా.. అమన్ ఠాకూర్ స్వస్థలం కార్వాల్ నగర్. 'సిగ్మా అండ్ కంపెనీ' అని పిలువబడే ఈ గ్యాంగ్‌స్టర్ ముఠాకు రంజన్ పాఠక్ నాయకత్వం వహిస్తున్నాడు. ఈ నేరస్థులు బీహార్‌లో నమోదైన అనేక ప్రధాన కేసుల్లో నిందితులుగా ఉండి.. పరారీలో ఉన్నారు.

# వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు

## హెచ్చరించిన వాతావరణ శాఖ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ప్రజల్లోకి ఉప్పెనలా ప్రభుత్వ వైఫల్యాలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. "కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను



దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్. జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్డినెన్స్ బిల్లు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్



చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.



# పదో తరగతి ఫీజుల షెడ్యూల్ విడుదల

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల హెడ్‌మాస్టర్లకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపింది. హెచ్ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.



# గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా..

**ప్రజా దీవెన, మెల్‌బోర్న్ :** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎక్కువ. ఏడాదిన్నరలో రూ.3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్‌లో భారత్ నుంచి హైదరాబాద్‌కు మాత్రమే స్థానం దక్కింది. బయో డిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ వనరులు అందించేలా యువతను తీర్చిదిద్దుతున్నాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# పోచారం కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించాం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యమ్నంపేట్ వద్ద అక్టోబర్ 22న సాయంత్రం కాల్పుల్లో గో రక్షక్ కార్యకర్త బిడ్ల ప్రసాంత్ అలియాస్ సోను సింగ్ తీవ్రంగా గాయపడ్డారన్నారు. గో రక్షక్ దళ్ కార్యకర్త ప్రశాంత్‌పై కాల్పులు జరిపిన నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు ఏ1 మొహమ్మద్ ఇబ్రాహీం ఖురేషీని అరెస్టు చేశామని... అలాగే సహ నిందితులు ఏ3 కురువ శ్రీనివాస్, ఏ4 హసన్ బిన్ మోసిన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరో నిందితుడు ఏ2 హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నాడన్నారు. ఇబ్రాహీం.. పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. గోవుల అక్రమ రవాణా బయటపెట్టాడని ప్రశాంత్‌పై నిందితులు కక్ష పెట్టుకున్నారన్నారు. నిందితుడు ఇబ్రాహీం, బాధితుడు సోను సింగ్‌కు గతంలో పరిచయం ఉందని చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇబ్రాహీం 12 సంవత్సరాలుగా పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. ప్రశాంత్ గతంలో 6 సార్లు పశువుల అక్రమ రవాణా అడ్డుకున్నాడని తెలిపారు. దాంతో ఇబ్రాహీంకు 1 కోటి రూపాయల నష్టం వచ్చిందన్నారు. ఈ క్రమంలో సోనూ




సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై ఇబ్రాహీం కక్ష పెంచుకున్నాడన్నారు సీపీ. పశువులను రవాణా చేసుకోవాలంటే 5 లక్షలు ఇవ్వాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడని నిందితులు చెబుతున్నారని.. దీనిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ తెలిపారు. నిందితుడు శ్రీనివాస్.. సెటిల్ చేసుకుందాం, మాట్లాడుకుందామని చెప్పి ప్రశాంత్‌ను స్పాట్‌కు రప్పించాడని... మాట్లాడుకుందామని పిలిచి ఫైరింగ్ చేసి పారిపోయారన్నారు. పిస్టల్‌ను ఛత్తీస్‌గఢ్‌లో కొనుగోలు చేసినట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు వాడిన వెహికల్ సీజ్ చేశామని... ఒక పిస్టల్, మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ ఏడాది రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5110 పశువుల్ని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సంవత్సరం పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

## డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

గోరక్ష సభ్యుడు సోనూసింగ్‌పై బుధవారం జరిగిన కాల్పులను నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు పిలుపునిచ్చారు. దీంతో డీజీపీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జరిగిన సోనూ సింగ్ పై కాల్పులను నిరసిస్తూ ధర్నాకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారు. దశలవారీగా వస్తున్న బీజేపీ సభ్యులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. డీజీపీ ఆఫీసులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్‌రావు చేరుకున్నారు. గోరక్షకు కాల్పుల అంశంపై డీజీపీకి మెమొరాండం ఇచ్చారు. అటు కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రవీంద్ర భారతి, అసెంబ్లీ ఏరియాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

- ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు
- కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. గురువారం తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, ఆప్తుడు రోహిన్‌రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే కేసీఆర్ చెప్పారు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరింపులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ-కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ ఏమాత్రం కాపాడలేదని మేము చెప్తున్నాం. కాంగ్రెస్ పరిపాలనలో పరిపాలన లేదు, ప్రజా పాలన లేదు. కేవలం అరాచకాలు, అవినీతి, బెదిరింపులు, కమీషన్లు, టెండర్ల రిగ్గింగ్ అన్నీ నడుస్తున్నాయి.

# మా సహనం పిరికితనంగా బావించొద్దు

- పోలీసులు చేయలేని పనిని భజరంగ్ దళ్ కార్యకర్తలు చేస్తే తప్పా?
- మా సహనాన్ని పరికితనంగా భావిస్తే ఖబడ్దార్
- ప్రభుత్వంపై బండి సంజయ్ నిప్పులు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గోవులను రక్షించిన ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన ఎంఐఎం నేత ఇబ్రహీంకు రివాల్వర్ ఎట్లా వచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. గోవధ చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమైతే, ఆ పని చేస్తున్న ప్రశాంత్ సింగ్ పై పోలీసులే అభాండాలు మోపడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పాలనలో గూండాలు, రౌడీలకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు చేయలేని పనిని భజరంగ్ దళ్ కార్యకర్తలు చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. తక్షణమే డీజీపీ క్షమాపణ చెప్పడంతోపాటు ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపటి క్రితం రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బీజేఎల్పీ ఉప నాయకుడు పాయల శంకర్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, జె.సంగప్ప తదితరులతో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గోవులను రక్షిస్తూ కాల్పులకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్ సింగ్ (సోనూ సింగ్) ను పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సోనూ సింగ్ వైద్యానికి అయ్యే ఖర్చును పార్టీ భరిస్తుందని, అతనికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయా నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. 'గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేస్తే ముస్లిం ఓట్లు పోతాయని కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయి. ఆనాడు బీఆర్ఎస్ పాలనలో ఎంఐఎం గూండాలు గోవులను వధించారు. భారతీయులందరూ గోమాతను తల్లిగా, దైవంగా భావించే సంస్కృతి ఉంది. ఇస్లాంలో ఎక్కడైనా గోవులను వధించాలని ఉందా? లేనేలేదు. ఇకనైనా గోవులను మాతగా భావించండి. అట్లా కాకుండా గోవులను వధిస్తే కన్న తల్లిని వధించినట్లే. అయినా చేస్తామంటే మీ విజతకు వదిలేస్తాం'.. అని అన్నారు. 'మా సహనానికి ఒక హద్దు ఉంటుంది. పరికితనంగా భావిస్తే ఖబడ్దార్. గోవులను గోశాలకు తరలిస్తామని సీఎం చెప్పడం కాదు... గోవధ చట్టాన్ని అమలు చేసి చేతల్లో చూపాలి' అని డిమాండ్‌చేశారు. ఇకనైనా గోవులను వధించే వాళ్లను పట్టుకోకుంటే భజరంగ్ దళ్ కార్యకర్తలు చేతులు ముడుచుకుని కూర్చోరని, వాళ్లే పట్టుకుని తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. 'ప్రశాంత్ సింగ్ ధర్మం కోసం పనిచేస్తున్నడు. ఎన్నోసార్లు గోవులు కబేళాకు తరలించకుండా కాపాడారు. అట్లాంటి వ్యక్తిపై డబ్బుల కోసం బెదిరించాడని పోలీసులు చెప్పడం నీచం. కొంచెమైనా సిగ్గుండాలి' మండిపడ్డారు. ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలి. పోలీసులు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి తప్పుడు ప్రచారం చేస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నానన్నారు. డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసలు శాంతి భద్రతలు ఉన్నాయా? ఇప్పటికే 500 కు పైగా హత్యలు జరిగాయి. యధేచ్చగా గన్ కల్చర్ పెరిగిపోయింది. పోలీసులు కూడా దాడులకు గురవుతున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

## రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్ల నియామకం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందుకు సంబంధించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా నియమించిన అధికారులు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రకటించారు. జీపీవోలు, ఇంజినీర్లు, సర్వేయర్ల నియమకాలతో ఉపాధి అవకాశాలని తమ ప్రభుత్వం విస్తరించిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని నియమించామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగుల కలలు కల్లలు అయి-ుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# హరీశ్‌రావు పిటిషన్‌పై విచారణ వాయిదా

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలని హరీశ్ రావు పిటిషన్ వేశారు. కౌంటర్ దాఖలు చేయకపోవడంపై అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది. కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరీశ్ రావుపై బాచుపల్లి పీఎస్‌లో కేసు నమోదు అయింది. హరీశ్ రావుతో ప్రాణహాని ఉందని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. కేవలం రాజకీయ కక్షల కారణంగానే పోలీసులు కేసు నమోదు చేశారని విచారణ సందర్భంగా హరీశ్ తరఫు న్యాయవాది వాదించారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు కొట్టేసిందని న్యాయస్థానానికి తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.

# ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

## ప్రజల సమస్యలపై గళమెత్తుతూనే ఉంటాం

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** రాష్ట్రంలో 19 ఏళ్ల క్రితం ఎన్జీవోగా పుట్టిన తెలంగాణ జాగృతి సంస్థ ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ గా ఉన్నా ప్రజల సమస్యలపై గళ మెత్తిందన్నారు. ఇకపైనా అదే వైఖరిని కంటిన్యూ చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల తరపున మాట్లాడామని, ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో తెలంగాణ జాగృతి తన గళాన్ని వినిపించిందని అన్నారు. ప్రజల తరపున పోరాడాలంటే రాజకీయ పార్టే కానవసరం లేదన్న ఆమె.. కానీ ప్రజలు కోరుకుంటే మాత్రం తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. తెలంగాణ జాగృతి కూడా రాజకీయపార్టీగా మారడం కూడా పెద్ద విషయం కాద న్నారు. కానీ సమయం, సందర్భంగా వచ్చిన పుడు జాగృతి సంస్థ కూడా రాజకీయ పార్టీగా ఆవిర్భవించవచ్చని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ఈ నెల 25న నిజామాబాద్ లో తెలంగాణ జాగృతి జనం బాట యాత్రను ప్రారంభించి నాలుగు నెలల పాటు నిర్విరామంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అందరి సలహాలు, సూచనలతో యాత్రను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.





# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బిజెపి పోరు

## నవంబర్ తొలివారంలో 'చలో హైదరాబాద్'

## బండి సంజయియ్‌తో కాలేజీ యాజమాన్యాల భేటీ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్య ధోరణితోపాటు విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరించడాన్ని తెలంగాణ భారతీయ జనతా పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. ఇప్పటికే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందితో నవంబర్ తొలివారంలో 'చలో హైదరాబాద్' నిర్వహించేదుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించేదాకా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. గత రెండురోజులుగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావులను కలిసి మద్దతు కోరుతున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో పలువురు ఇంజనీరింగ్, బీఈడీ, ఇతర ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సమావేశం అయ్యాయని తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌తోపాటు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తమ గోడును వెళ్లబోసుకున్నాయి. 'తెలంగాణలో సుమారు 2500 ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. ఇంజనీరింగ్, మెడిసిన్, బీఈడీ, డిగ్రీతో సహా 15 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ప్రైవేట్ కాలేజీల్లో చదువుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా బకాయిలు ఇవ్వడంలేదు. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. కాలేజీల్లో చదువు చెప్పే అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నాం. కాలేజీ అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీలూ చెల్లించలేకపోతున్నాం. జీతాలు రాకపోవడంతో అధ్యాపకులు సైతం నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. కాలేజీలనిర్వహణ పెనుభారంగామారింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆయా విద్యార్థులు ఉన్నత కోర్సులకు వెళ్లలేక, ఉద్యోగాలు పొందలేక ఇబ్బంది పడుతున్నారు. అంతిమంగా 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదివే విద్యార్థులంతా పేదరికం నుంచి వచ్చిన వాళ్లేనని, వాళ్లు సొంతంగా ఫీజులు కూడా చెల్లించే పరిస్థితి లేదు' అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇకపై ప్రతినెలా రూ.500 కోట్ల చొప్పున ఏడాదిలో రూ.6వేల కోట్లు చెల్లిస్తానని, వీటితోపాటు మిగిలిన బకాయిలన్నీ చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అయినా నేటి వరకూ ఒక్క నెల బకాయి కూడా చెల్లించలేదు. మాటను నిలబెట్టుకోనందుకు తాము సమ్మె నోటీసు ఇస్తే కాలేజీల్లో తనిఖీల పేరుతో విజిలెన్స్ టీమ్ లను పంపి బెదిరిస్తున్నారు. బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లిస్తే తనిఖీలు చేసినా తమకు ఇబ్బంది లేదు. మేము పొరపాట్లు చేస్తే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పేర్కొన్నాయి. కాలేజీల యాజమాన్యాల ఆవేదన విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌తో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేలా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల పక్షాన బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ విషయంలో కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తక్షణమే బకాయిలన్నీ చెల్లించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు భవిష్యత్తు కార్యాచరణపై కాలేజీ యాజమాన్యాలతో బండి సంజయ్, లక్ష్మణ్ చర్చించారు. రెండు, మూడు రోజుల్లో నగదు చెల్లించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అందులో వివిధ రూపాల్లో నిరసనలు తెలపడంతోపాటు నవంబర్ మొదటి వారంలో రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో చదివే లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించే విషయంపై చర్చలు జరిపారు. ఒకటి, రెండు రోజుల్లో బీజేపీ పక్షాన రాష్ట్ర నాయకత్వం యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# కేటీఆర్ పెడబొబ్బలు పెట్టి ఏం లాభం

## పిచ్చి పిచ్చిగా వాగినంత మాత్రాన మొగోడివి కాదు • ప్రభుత్వ విప్ ఆది



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆది శ్రీనివాస్ 'కేటీఆర్.. నువ్వెన్ని పెడబొబ్బలు పెట్టినా ఏం ఉపయోగం లేదు. మా ముఖ్యమంత్రి పైన పిచ్చి పిచ్చిగా వాగినంత మాత్రాన నువ్వు పెద్ద మొగోడివి కావు' అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంత కాలం కేటీఆర్, కేసీఆర్ ఇద్దరు కలిసి తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. 'మీ బతుకు, నీ అయ్య బతుకు ఏమిటో తెలంగాణ ప్రజలు తేల్చేశారు. అధికారంలో ఉన్న రోజుల్లో సువర్ణపురం దొంగల్లా పాలన చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రగతిభవన్ గడీ కట్టుకున్నారు. మీ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు కరివేపాకులా వాడి పారేశారు. మా ముఖ్యమంత్రి అందరినీ గౌరవంగా చూస్తారు. మీలా గేటు దగ్గర అవమానించి పంపించడం లేదు. వేదికలపై మంత్రులను ఈసడించుకోలేదు, ఈకముక్కలా తీసిపారేయలేదు. దళిత డిప్యూటీ సీఎంను కారణం చెప్పకుండా బర్తరఫ్ చేసిన చరిత్ర కూడా కేసీఆర్‌దే' అని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. 'అవినీతి సొమ్ములో వాటా అడిగిన సొంత బిడ్డను పార్టీ నుంచి గెంటివేసింది మీ చరిత్ర. పదేళ్ల అధికారంలో నిజాయితీగల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పక్కన పెట్టి రిటైర్డ్ అధికారులతో రాజ్యం నడిపారు. తెలంగాణ పోలీసులు ఏం పీకుతున్నారంటూ వాగుతున్నారు. వెయిట్ చేయి.. అన్ని చూస్తున్నాం. సొంత ఇళ్లు చక్కబెట్టుకోలేని నువ్వు మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతావా?. నీ చెల్లెలు అడిగిన ఒక్క ప్రశ్నకైనా ఇప్పటివరకు సమాధానం చెప్పావా?. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కేటీఆర్ చేస్తున్న రాజకీయ ప్రదర్శనలను ఆపు. నువ్వెంత ఎగిరిపెడ్డా ఉపయోగం లేదు.. నీ మూతి పళ్లే రాలుతాయి చూసుకో' అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం!

దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్ధిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

# మహాకూటమి పోస్టర్ నుంచి రాహుల్ ఫొటో అవుట్




**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** కూటమి తరపున సీఎం అభ్యర్థి ప్రకటన కోసం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ పోస్టర్ల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమ వుతోంది. వచ్చే నెల బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నేడు ప్రతిపక్ష కూటమి పార్టీలు పాట్నాలోని ఓ హెూటల్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్లలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఫొటోను మాత్రవే ప్రముఖంగా ప్రదర్శించారు. మిగతా భాగస్వామ్య పార్టీల నేతల చిన్న ఫొటోలను పోస్టర్లలో ఏర్పాటు చేశారు. అ యితే, అందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఫొటో మా త్రం ఎక్కడా కనిపించలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజ ఓకీ ఓయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన పోస్టర్లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు విమ ర్శలకు ఎక్కుపెట్టింది. తేజస్వి యాదవ్, ఆయన మద్దతుదారు లు.. రాహుల్ నాయకత్వాన్ని అవమానించారంటూ వ్యాఖ్యానిం చింది. తాజా పరిణామాలపై బీజేపీ నేత షెహజాద్ పూనవాలా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'నిన్నటి వరకూ రాహుల్ గాంధీయే కూటమి ముఖచిత్రంగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని స్పష్టమవుతోంది. ఈ కూటమికి గందరగోళం, విభజన, పదవుల కోసం ఆశ తప్ప.. ఒక లక్ష్యం గానీ, దార్శనికత గానీ లేవు' అంటూ ఎద్దేవా చేశారు.




## మాజీ రాష్ట్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి

**ప్రజా దీవెన, తిరువనంతపురం :** మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్‌కు చెందిన విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. కేరళ రాజ్‌భవన్‌లో నారాయణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దళిత కమ్యూనిటీకి చెందిన నారాయణన్.. 1997 నుంచి 2002 వరకు రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించారు. ఆయన సేవలు స్మరించేందుకు ఛాతి భాగం వరకు ఉన్న నారాయణన్ ప్రతిమను ఏర్పాటు చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, సీఎం విజయన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత ముర్ము మాట్లాడారు. కేఆర్ నారాయణన్ జీవితం ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

## వారి జీవితాల్లో దీపావళి చీకట్లు

**వేడుకల్లో పేలుడు వల్ల 125మంది కంటికి గాయాలు**



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి పండుగ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలోని కొన్ని కుటుంబాల్లో చీకటిని నింపింది. నేటి రోజుల్లో దీపావళి రోజు బాణాసంచా కాల్చడం పతాక స్థాయికి చేరింది. కొత్త కొత్త బాణాసంచా వీధుల్లో అందుబాటులోకి రావడంతో పిల్లలతో సహా పెద్దలు కూడా వాటిని కొనుగోలు చేసి కాల్చుతున్నారు. తాజాగా బాణాసంచా కాలుస్తుండగా అనుకోని ఘటన జరిగింది. తుపాకీ ఆకారంలోనే ఉండే బాణాసంచాను పిల్లలు పేలుస్తుండగా.. అందులోని విషపు రసాయనాలు పిల్లల కంటిపై పడి తీవ్ర ప్రభావం చూపింది. గన్ కాల్చేటప్పుడు.. గొట్టంలో పెట్టి గురి చూసి కాల్చుతారు. అలాగే చిన్నపిల్లలు కూడా కాల్చుతుండగా రసాయనాలు పేలి కళ్లపై పడ్డాయి . కేవలం రూ. 150-200 ఖర్చుతో తయారయ్యే కాల్షియం కార్బైడ్ తుపాకీ, పిల్లల జీవితాల్లో అంధకారం సృష్టించింది. కళ్ళకు గాయాలు కావడంతో పిల్లలందరిని ఆసుపత్రులకు తరలించారు. అయితే కొందరు పెద్దలు కూడా ఈ తుపాకిని పేల్చి తమ ప్రాణాల మీదికి తెచ్చుకున్నారు. ఆసుపత్రులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు 125 మందికి పైగా ఈ పేలుడు బారిన పడ్డారు. ఈ గ్యాస్ లైటర్, ప్లాస్టిక్ పైపు, సులభంగా దొరికే కాల్షియం కార్బైడ్‌తో ఈ బొమ్మ తుపాకిని తయారు చేస్తారు. పైపులో ఉన్న కార్బైడ్ నీటితో కలిసినప్పుడు ఆసిటైలిన్ వాయువు ఉత్పత్తి అవుతుంది. ఆ సమయంలో చిన్న చిమ్మటి చిమ్మరుతో భారీ పేలుడు సంభవిస్తుంది. పైపు పగిలిపోతే ప్లాస్టిక్ ముక్కలు కళ్లలోకి, ముఖంపైకి దూసుకెళ్లి తీవ్రమైన గాయాలు కలిగిస్తాయి. చాలా సార్లు పిల్లలు ఆసక్తిగా పైపులోకి చూడగానే పేలుడు జరిగి కళ్లకు, ముఖానికి, కార్నియాకు గాయాలయ్యాయి. భోపాల్ ఆసుపత్రుల నివేదికల ప్రకారం, వందకు పైగా బాధితుల్లో 20-30 శాతం మందికి తీవ్రమైన డ్యామేజ్ అయిందని పేర్కొంది. కొందరికి వెంటనే శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందని.. కొంతమందికి కార్నియా ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు.

## ముంబైలో అగ్ని ప్రమాదం



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఓ వాణిజ్య భవనంలో భారీ అగ్ని ప్ర ఓమాదం సంభవిం చింది. జోగేశ్వరి వెస్ట్ ఏ ఓరి ఓయాలోగల జె ఎంఎ ఓస్ బిజినెస్ సెం టర్‌లో ఒక్కసారిగా మం ఓటలు ఎగిసిపడ్డా యి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పుతున్నారు. భవనం పై అంతస్తులో పలువురు చిక్కుకున్నారు. వారిని కిందకు దించేందుకు రెస్క్యూ టీమ్స్ ప్రయత్నిస్తున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## శ్రీవారికి దర్శనానికి 18 గంటలు




**ప్రజా దీవెన, తిరుమల :** భక్తగ్రేసరుడు వేంకటేశ్వరస్వా మి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి న భక్తులు స్వామివారి దర్శనా నికి 21 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధదికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,853 మంది భక్తులు దర్శించుకోగా 22,551 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.47 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పడేనా

**రష్యాపై ఒత్తిడి పెంచే యత్నంలో ట్రంప్**

**చమురు సంస్థలపై నిషేధంతో చర్యలు**



**ప్రజా దీవెన, వాషింగ్టన్ :** రష్యా అధ్యక్షుడు పుతిన్, ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు. రష్యాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి పక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కలవాలని, ఆంక్షలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో పాటు దాని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు గాను 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. రష్యా ఎల్ఎన్‌జీపై నిషేధం విధించడం కూడా ఇందులో ఉంది. ఇదిలాఉండగా.. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విషయంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందన్నారు. తగ్గింపు క్రమంగా ఉంటుందని, ఇది మంచి చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు భారత్ నుంచి తనకు హామీ వచ్చిందని కూడా తెలిపారు. ఈ విషయంపై ట్రంప్ గత కొన్ని రోజులుగా సొంత ప్రకటనలు చేస్తూ వస్తుండగా.. భారత్ వాటిని ఖండిస్తుంది. అయినా, అగ్రరాజ్యం అధ్యక్షుడు మళ్లీ మళ్లీ ఇలాంటి ప్రకటనలే చేయడం గమనార్హం. అయితే ట్రంప్ ఎత్తుగడలు ఇతరదేశాలకు కంటగింపుగా మారాయి. ఎప్పుడు ఎలా వ్యవహరిస్తారో తెలియని దుస్థితి నెలకొంది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# నత్తనడకన తుంగతుర్తి వందపడకల ఆసుపత్రి నిర్మాణం

### ఆసుపత్రి నిర్మాణంతో దశాబ్దాల ప్రజల కలనెరవేరేదెన్నడో
### రెండేళ్లు కావస్తున్నా అసంపూర్తిగా నే ఆసుపత్రి పనులు



**ప్రజా దీవెన, తుంగతుర్తి:** తుంగ తు ర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణ మవుతున్న వంద పడకల ఆస్పత్రి పనులు గత రెండు సంవత్సరాలు గా నత్తనడకగా కొనసాగుతున్నా యి. నిర్మాణం చేపట్టి రెండు సంవ త్సరాలు పైగా అవుతున్న నిర్మాణ పనులు మూడు అడుగులు ముం దుకు ఆరడుగులు వెనుకకు అన్న చందంగా ఉంది. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న 100 పడ కల ఆసుపత్రి కల నెరవేరేది ఎన్న డూ అని ప్రజలు అనుకుంటున్నా రు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో తుంగతుర్తిలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చుతూ అప్పటి ప్ర భుత్వం జీవో తో పాటు నిధులను విడుదల చేసింది. దీంతో అప్పటి ప్ర భుత్వంలో ఉన్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రాష్ట్ర మంత్రి హరీష్ రావు ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈలోపు ప్ర భుత్వ మారడంతో ప్రస్తుత శాసనస భ్యులు మందుల సామేలు మరొక సారి వంద పడకల ఆసుపత్రికి శం కుస్థాపన భూమి పూజ చేశారు. ఈ ఆస్పత్రికి 44.95 కోట్లు పైగా ని ధులు మంజూరైనట్లు జీవో కూడా విడుదలైంది. గుత్తేదారు ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టారు. నిధుల కొరత కారణము లేక మరేదైనా కారణం తెలియదుగానీ ఆసుపత్రి నిర్మాణ పనులు మాత్రం గత కొద్ది నెలలుగా ఆగిపోయాయి. గత మూ డు నెలల నుండి గుత్తేదారు ఆస్పత్రి భవన నిర్మాణ పనులు చేపట్టకపో వడంతో పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న వంద ప డకల ఆసుపత్రి పనులు ఊపందు కోకపోవడంతో నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుందా అని ప్రజలు ఆశ తో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ ఆసుపత్రిలో 60 నుండి 70 మం ది వైద్య సిబ్బంది పనిచేస్తున్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కౌ న్సిలింగ్ లో తుంగతుర్తి ప్రభుత్వ ఆ సుపత్రికి వివిధ రకాల స్పెషలిస్ట్ డా క్టర్లు కూడా వస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆస్పత్రి ఎలాంటి ఆపరేష న్లు జరగక కేవలం ఓపికి మాత్రమే పరిమితమైంది.

**పెరుగనున్న వైద్య సేవలు. ..**

వంద పడకల ఆసుపత్రి భవాని ని ర్మాణాలు పూర్తయితే అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు ఆసు పత్రి లో అందుబాటులోకి రానున్నాయి. అత్యవసర వైద్య సేవలకు ఇకమీద ట 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యాపేటకు గాని వంద కిలోమీ టర్ల దూరంలో ఉన్న ఖమ్మం వరకు పరుగులు పెట్టాల్సిన దుస్థితి నుం డి విముక్తి లభించనుంది. అంతేకాక వైద్య సిబ్బంది సంఖ్య సుమారు మూడు రెట్లు పెరగనుం ది. పెద్ద ఆపరేషన్ థియేటర్లో, అధు నాతన వైద్య పరికరాలు, ఇన్టెన్సీవ్ కేర్, ఆక్సిజన్ పరికరాలు, రక్త పరీక్ష ల ల్యాబ్, సిటీ స్కానింగ్, బ్లడ్ బ్యాంక్, లాంటి అనేక వసతులతో అందుబాటులోకి వస్తాయి. అంతే కాక సివిల్ సర్జన్లు, వివిధ రోగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు, రే డియాలజిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లాంటిది 150 మంది పైగా వైద్య సి బ్బంది ప్రజలకు సేవలు అందించ నున్నారు. వంద పడక ఆసుపత్రి ఏర్పాటు పట్ల తుంగతుర్తి నియోజ కవర్గంలోని ఆరు మండలాలతో పా టు తొర్రూరు దంతాలపల్లి తదితర మండలాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి రానుంది. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ఆసుప త్రి నిర్మాణ పనులు వేగవం తం చేసి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ప్రస్తుతం ఉన్న సిబ్బందితో ఉన్న వసతులతో ఆసుపత్రిని ప్ర జలకు ఎలాంటి ఇబ్బందులు కల గకుండా సిబ్బంది కృషి చేస్తున్నారు. బాగా ఆసుపత్రిలో జనరేటర్ సౌ క ర్యం లేనట్లు సమాచారం అంతేకాక దశాబ్దాల కాలం క్రితం ఏర్పాటు చే సిన ఎక్రే మిషన్ కేవలం ఆసుపత్రి లో ఆత్యాదనగానే మిగిలింది. ఎ క్రే మిషన్ పనిచేయకపోవడం తో ఆసుపత్రికి దెబ్బలు తగిలి వచ్చే పే షెంట్ ఎక్సరే తీసిన ఒక్కోసారి విరి గిన భాగం కనబడడం లేదని మళ్లీ డిజిటల్ ఎక్రే కోసం వెళ్లాల్సి వ స్తుందని విషయం తెలుస్తోంది. ఆ స్పత్రిలో ఉన్న అరకొర వసతు లను పరిశీ లించి తక్షణమే అన్ని వ సతులు ఉండే విధంగా ఏర్పాటు చే యాలని అలాగే ఆసుపత్రి నిర్మాణం ఆగిపోయిన విషయాన్ని పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతం అయ్యే లా చర్యలు తీసుకోవాలని యావత్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతుంది.

## పత్తి రైతుల చరవాణి నంబర్లు వెంటనే అప్డేట్ చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి

**ప్రజా దీవెన, నార్కట్‌పల్లి:** పత్తి రై తుల చరవాణి నంబర్లు అప్డేట్ చే యాలని రాష్ట్ర వ్యవసాయ, ప శు సంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి చె ప్పారు. గురువారం ఆయన నల్గొం డ జిల్లా నార్కెట్ పల్లి మండలం చౌ డంపల్లి వద్ద ఉన్న వరమహాలక్ష్మి జి న్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి సందర్శించారు. నల్లగొండ జిల్లాలో ఈ వానాకాలం పత్తి ఉత్పత్తి, జిన్నింగ్ మిల్లులు, అ మ్మకాలు, తదితర విషయాలను ముందుగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారులతో అడిగి తెలుసు కు న్నారు.రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల పత్తి రై తులు ఉన్నారని,నల్గొండ జిల్లాలో 2.77 లక్షల మంది పత్తి రైతులున్న ట్లు సమాచారం ఉందని డైరెక్టర్ తెలిపారు. అయితే పత్తి అమ్మకాలకు ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉన్నం దున తప్పనిసరిగా పత్తి రైతుల చర వాణి నంబర్లు అప్డేట్ చేయాల్సి ఉందని అన్నారు. జిల్లాలోని పత్తి రై తుల మొబైల్ నెంబర్లను ఎప్పటిక ప్పుడు అప్డేట్ చేయాలని చెప్పారు. అలాగే జిన్నింగ్ మిల్లులు డాష్ బో ర్డు నిర్వహించాలని, రోజు వారిగా ఎంతమంది రైతులు పత్తిని మిల్లు లకు తీసుకొస్తున్న వివరాలు, అలా గే రాబోయే వారం రోజుల్లో మిల్లు లకు వచ్చే పత్తి రైతుల వివరాల న్నిటిని నమోదు చేయాలన్నారు. చరవాణి అప్డేట్ చేసిన రైతు ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాల న్నింటిని ఆటోమేటిక్ గా సాఫ్ట్ వేర్ లో అప్డేట్ అయ్యే విధంగా సీసీఐ సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరి గిందని, అందువల్ల పత్తి రైతుల వి వరాలన్నీ అప్డేట్ చేయాలని చె ప్పా రు. అలాగే వ్యవసాయ శాఖ తర ఫున ఒక వ్యవసాయ అధికారిని అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద నియ మించాలని, ఏదైనా కారణం చేత మిల్లుకు పత్తి వచ్చిన రోజు కొనుగో లు చేయనట్లయితే మరుసటి రోజు లేదా రెండవ రోజు రైతు అక్కడే ఉండి అమ్ముకునేం దు కు వీలుగా వ్యవసాయ అధికారులు అందు బాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వరమహా లక్ష్మి కాటన్ మిల్లుకు పత్తి తీసుకు వచ్చిన రైతులతో ముఖాముఖి మాట్లాడారు. తేమ, నాణ్యత పరి శీలించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రైతు లు నాణ్యత ప్రమాణాలతో పత్తిని మిల్లులకు తీసుకురావాలని, నా ణ్యత ప్రమాణాల విషయమై సిసిఐ లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ ఆదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవెన్యూ అద నపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి : డి ఐ ఈఓ నాయక్



**ప్రజాదీవెన సూర్యాపేట :** ఇంటర్ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని సూర్యాపేట డి ఐ ఈ ఓ భాను నాయక్ తెలిపారు గురువారం నిమ్మికల్ ప్రభుత్వ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి ఇప్పటినుంచే వారికి కావాల్సిన మెటీరియల్ అందించాలన్నారు ప్రతి విద్యార్థి ప్రతిరోజు కళాశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్లాస్ ఇన్చార్జులు ప్రతి తరగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తరగతులకు హాజరు గారిని విద్యార్థులను ఫోన్ ద్వారా సంప్రదించి కళాశాలగ్రప్పించాలన్నారు. ఇంటర్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం యుడైస్, ఎంఆర్వైచ్ పూర్తికాని విద్యార్థులకు పరీక్ష ఫీజులను తీసుకునేది లేదని తేజ్ చెప్పినట్టు వివరించారు ప్రతి విద్యార్థి హాజరు శాతం 70 ఉండాలని లేనియెడల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు కళాశాలకు వచ్చిన విద్యార్థులను సాయంత్రం వరకు చదివించాలని సూచించారు హాజరుకాని విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ శుభాలన్నారు కళాశాలలో డిజిటల్ పాఠాలు బోధించేందుకు ప్రత్యేకంగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు ప్రతి అధ్యాపకుడు కళాశాల అభ్యున్నతి కోసం మంచి ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు త్వరలో కళాశాల పరిధిలోని 9వ తరగతి పదవ తరగతి చదివే విద్యార్థులతో మమే బికం కావడానికి అధ్యాపకులను పాఠశాలల వారీగా నియమిస్తామని చెప్పారు కళాశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థుల వివరాలు సేకరించాలన్నారు వచ్చే విద్యా సంవత్సరానికి అనుకూలంగా విద్యార్థులను కళాశాల రప్పించేందుకు వారితో మమేకం కావాలని కోరారు ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ఇంటర్నెట్ బోర్డ్ కమిషనర్ సెక్రెటరీ చెప్పిన విధంగా కళాశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు సమావేశంలో అధ్యాపకులు అధ్యాపకే ఇతర సిబ్బంది

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పేద ప్రజల సొంతింటి కల నెరవే ర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్లు
### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



ప్రజా దీవెన, తుంగతుర్తి: తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్య సదుపాయం కలను నెరవేర్చ డమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వెలుగు పెల్లి గ్రా మంలో 15వ ఆర్థిక సంఘం నుండి విడుదలైన రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్రంకు భూమి పూజచేశారు. అనంతరం తుంగతుర్తి మండల కేం ద్రంలో ప్రారంభించి నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేసి ఇందిర మ్మ ఇండ్లకు ముగ్గుల పోసే కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల ఆ రోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాము ఖ్యత ఇస్తుందన్నారు పేదల సొం తింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నా రు.గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేద కుటుంబా ని కి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండే ళ్లలో విద్యా, వైద్య రంగాల బలోపే తం కోసం కృషి చేస్తుందన్నారు. చా లా గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల ని ర్మాణం చేపట్టాల్సి ఉందని, త్వర లో పూర్తి చేయడానికి కృషి చేస్తా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం, ఎంపీ డీ వో శేష్ కుమార్, పంచాయతీరాజ్ డిఇ లింగా నాయక్, ఏఈ మహేష్, టిపిసిసి సభ్యులు గుడిపాటి నరస య్య,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసి సిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విం డో చైర్మన్ గుడిపాటి సైదులు వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ మాచర్ల అనిల్, పట్టణ అధ్యక్షుడు, తుంగతుర్తి ఉప్పుల రాంబాబు యాదవ్, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు,గంగరాజు, వెలుగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం వెంకన్న, మాజీ ఎంపిటిసి ఆంగోతు సోమ్లా నాయక్, గ్రామ కార్యదర్శి దుబ్బాక రఘు,దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, ముత్యాల వెంకటేశ్వర్లు, వీరబోయిన రాము లు, సుమన్, రమేష్, జలంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో ఓ పెన్ హౌజ్ కార్యక్రమం

### రేపటి రక్తదాన కార్యక్రమానికి యువత,జిల్లా ప్రజలు అధిక సం ఖ్యలో పాల్గొనాలన్న జీల్లా ఎస్పి శర త్ చంద్ర పవార్

**ప్రజా దీవెన, నల్లగొండ:** ఈ నెల అ క్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వ హించే పోలీస్ అమరవీరుల సంస్మ రణ వారోత్సవాలలో బాగంగా గు రువారం అమరవీరుల త్యాగాల ను, స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యా లయంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఓ పెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్దిని, విద్యా ర్థులకు పోలీస్ సిబ్బంది నిర్వహిం చే విధులు,విది నిర్వహణలో సం ఘవిద్రోహక శక్తులు ఎదురైనప్పుడు ఉపయోగించే ఆయుధాలు, విఐ పిల పర్యటన సమయంలో వారి భ ద్రతా రిత్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వ్యవహరించిన తీరుపై వివరించా రు. బాంబ్ డిటెక్టర్ పరికరాలు, పోలీస్ డాగ్స్ వాటి పనీతీరును, నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిం ది తులను కనిపెట్టే విషయంలో కావ లిసిన క్లూస్ ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, మహిళ భద్రత పైన షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీ సీ కెమెరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన టెస్టింగ్ కిట్ లతో తదితర స్టాల్స్ ఏ ర్పాటు చేసి సంబంధిత అధికా రు లు, సిబ్బంది విద్యార్దిని, విద్యార్థుల కు పూర్తిస్థాయిలో అవగాహన క ల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో జి ల్లా ఎస్పి మాట్లాడుతూ ప్రస్తుత పరి స్థితుల్లో ఎక్కువుగా ప్రతి రోజు ఎక్క డో ఒక చోట సైబర్ నేరాల జరుగు తున్నాయని,వాటి వలలో పడకుం డా అనవసరమైన యాప్ లను డౌ న్లోడ్ చేసుకోవద్దని మరియు ఎవ్వరి కీ కూడా ఓ.టి.పిలు చెప్పకుండా జా గ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అ లాగే గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల సేవించడం వల్ల కలిగే ఆ రోగ్య సమస్యలు భవిష్యత్తులో జరి గే పరిణామాల పై వివరించారు. సో షల్ మీడియా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ లలో అవసరమైన వీడియోలు చూ స్తూ సమయాన్ని వృధా చేసుకోకుం డా, చదువుల మీద శ్రద్ధచూపి అను కున్న లక్ష్యాలను సాధించాలన్నా రు. అలాగే రేపు జిల్లా పోలీసు కార్యా లయంలో ఉదయం 10.30 గంటల కు అమరవీరుల సంస్మరణ వారో త్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న రక్తదాన కార్యక్రమానికి జిల్లా ప్రజ లు, యువత, యువజన సంఘా లు, విద్యార్థి సంఘాల వారు అమ రవీరుల త్యాగాలను గుర్తు చేసు కుంటూ అధిక సంఖ్యలో పాల్గొ నా లని ఈ సందర్భంగా ఎస్పీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డి.యస్.పి శ్రీనివాస్, సిఐలు రాఘవరావు, రాము, మహా లక్ష్మయ్య, కరు ణాకర్,రాజశేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు, సంతోష్,శ్రీను,సూరప్ప నాయు డు, ఆర్.యస్.ఐ లు కళ్యాణ్ రాజ్, రా జీవ్,సాయిరాం, సంతో ష్, అశోక్, శ్రావణి, మమత, సిబ్బంది, విద్యార్ది ని,విద్యార్దులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడు గాదరి కిషోర్ కుమార్ ను విమర్శిస్తే ఊరుకోనేది లేదు

**శాలిగౌరారం :** మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదని శాలిగౌరారం మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షులు మామిడి రమేష్ అన్నారు.ఈ సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం మామిడి రమేష్ మాట్లాడుతూ ఉస్మానియా ఉద్యమంలో ముందుండి పోరాడి రెండు పర్యాయలుగా తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికై తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన తుంగతుర్తి టైగర్ డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంపయే పొద్దుతిరుగుడు పువ్వు లాంటి కాంగ్రెస్ నాయకులు గాదరి కిషోర్ లాంటి మచ్చలేని నాయకుని పైన విమర్శలు చేయడం, అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బట్ట వీరబాబు, బాకీ వెంకన్న, పనికేర కమలాకర్, యమగాని వెంకన్న, తీగల వెంకన్న, దేవరకొండ సైదులు, ఐలపాక నాగరాజు, షేక్ షరీఫ్, గుండ్ల రవి, మొలుగురి ప్రభు, ఐలపాక అశోక్, బట్ట కిరణ్, తీగల సైదులు తదితరులు పాల్గొన్నారు.






## నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం

నకిరేకల్ : నకిరేకల్, శాలిగౌరారం, కట్టంగూరు లయన్స్ క్లబ్స్ ల ఆధ్వర్యంలో శాలిగౌరారం క్లబ్ వారి సహకారం తో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు కుమారుడు కార్తీక్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తల్లి నాగమణి.. సోదరి దివ్య ల దాతృత్వంతో గురువారం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అటెండెన్స్ 100 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. నకిరేకల్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, డీసీలు ఎన్ రామ్మోహన్ రావు, ఎర్ర శంభు లింగారెడ్డి,ఎల్లపు రెడ్డి యాదగిరిరెడ్డి,డెంకల సత్యనారాయణ, సెంటినియల్ క్లబ్ అధ్యక్షుడు కందాల ప్రేమ్నాథ్ రెడ్డి, నవ్య క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ వుప్పల సంతోష్ కుమార్, క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు, కోశాధికారి అండె%శీ% వెంకన్న, సెంటీనియల్ క్లబ్ కోశాధికారి కందాల వెంకటరెడ్డి , చంద్రశేఖర్ శెట్టి, శివకోటి ఆంజనేయులు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్‌లో ప్రైవేట్ బస్సు దగ్ధం

## పలువురు ప్రయాణికులు సజీవదహనం



**ప్రజా దీవెన, హైదరాబాద్:** ఆంధ్ర ప్ర దేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాలో శుక్ర వారం తెల్లవారుజామున హృద య విదారక ఘోర దుర్ఘటన చోటు చేసుకుంది. తెలిసిన వివరాల మే ర కు...కర్నూలు జిల్లాలో ప్రైవేట్ బ స్సు అగ్నిప్రమాదానికి గురై బస్సు కాలిబూడిదైంది. ఈ ప్రమాదంలో పదుల సంఖ్యలో ప్రయాణికులు సజీవ దహనానికి గురైనట్లు సమా చారం అందుతోంది. దాదాపు 30మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బెంగుళూరు వె ళ్తున్న క్రమంలో కావేరీ ట్రావెల్స్ బ స్సు మంటల్లో చిక్కుకొని కాలి బూ డిదైంది. బస్సును బైక్ ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పలువురు ప్ర యాణికులు అగ్నికి ఆహుతి అ య్యారని తెలుస్తోంది. బస్సులో 40 మందికి పైగా ప్రయాణికులు ఉన్నా రు. కర్నూల్ జిల్లా కల్లూరు మండ లం చిన్నటేకూరు సమీపంలో దుర్ఘ టన చోటు చేసుకుంది. కర్నూలు జిల్లాలో ఘోర అగ్నిప్రమా దం చోటుచేసుకవడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. క ర్నూల్ జిల్లా కల్లూరు మండలం చి న్నటేకూరు దగ్గర కావేరీ ట్రావెల్స్ బస్సు మంటల్లో కాలిబూడిదైంది. శుక్రవారం తెల్లవారుజామున 3 గం టల ప్రాంతంలో బస్సులో ఈ అగ్ని ప్రమాదంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్ నుంచి బెంగళూరు వె ళ్తున్న క్రమంలో ఓ బైక్‌ను బస్సు ఢీ కొట్టి ఆ తర్వాత బైకు బస్సుకిందకు వెళ్లి పేలిపోవడంతో మంటలు చెల రేగినట్లు తదనంతరం వెంటవెం టనే బస్సు మొత్తం మంటలు వ్యా పించడ%శీ%, మంటలు చెలరేగడంతో 12 మంది ప్రయాణికులు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ద్వారా బయటపడడం పదు ల సంఖ్యలో పలువురు ప్రయాణీకు లు సజీవదహనం కావడం చకచక జరిగిపోయాయని ప్రాణాలతో బ యటపడ్డ ప్రయాణికులు బిక్కు బి క్కుమంటూ చెబుతున్నారు.

బస్సు దగ్ధం ప్రమాద%శీ%లో గాయపడ్డ క్షతగాత్రులను చికిత్స నిమిత్తం క ర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. బస్సు బెంగళూరు నుం చి హైదరాబాద్ వెళు ్తండగా ఈ ఘ టన చోటుచేసుకుంది. ప్రమాద స మయంలో బస్సులో 40 మంది ప్ర యాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన ప్రాంతంలో భారీ వర్షం కురివడంతో సహాయక చర్య లకు ఆటంకం కలిగిందని తెలిసింది.

### కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్ర మాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి

బస్సు దగ్ధమైన ఘటనలో పలువు రు చనిపోవడంపై ఆంధ్రప్రదేశ్ ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు తీవ్ర విచారం వ్యక్తం . ప్ర మాద ఘటనను దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు. సీఎస్ తో పాటు ఇతర అధికారులతో మా ట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకు న్నారు. ఉన్నత స్థాయి యంత్రాం గం అంతా ఘటనా స్థలానికి వెళ్లి స హాయక చర్యల్లో పాల్గొనాలని ఆదే శించారు. క్షతగాత్రులకు, బాధితు లకు అవసరమైన సహకారం అం దించాలని, మృతుల సంఖ్య పెర గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

### సీఎం రేవంత్ తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘోర ప్రమాదానికి గురైన సంఘట నపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలు తీ సుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో మర ణించిన కుటుంబాలకు తీవ్ర సంతా పం తెలిపారు. బస్సు ప్రమాద ఘట నపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ లతో మా ట్లాడారు. సహాయక చర్యల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని చె ప్పారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని గద్వాల్ కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు.

# తల్లిదండ్రుల మృతితో అనాథలుగా మారిన పిల్లలు



**ప్రజా దీవెన... తుంగతుర్తి :** తల్లిదండ్రుల మృతితో పిల్లలు అనాథలుగా మారిన సంఘటన మండల పరిధిలోని వెంపటి గ్రామంలో చోటుచేసుకుంది. ఎందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్. భార్య లావణ్య దంపతులకు ఇద్దరు సంతానం కాగా మహేష్ ఆటో నడుపుతూ జీవన కొనసాగిస్తున్నాడు, ఈ క్రమంలో మహేష్ భార్య లావణ్య నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది, దీంతో మహేష్ కూడా భార్య మీద బెంగతో అనారోగ్యానికి గురై గురువారం మరణించాడు, దీంతో వారిద్దరి పిల్లలు వరుణ్ (14) వర్షిత (6) అనాథలుగా మారారు. తండ్రి మృతదేహం వద్ద పిల్లలు ఏడుస్తుండడంతో ఈ సంఘటన పలువురిని కంట తడి పెట్టించింది. అమ్మ నాన్నలు ఇద్దరు మరణించడంతో పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు, ఎవరైనా దాతలు, ప్రభుత్వం, ముందుకు వచ్చి చిన్నారులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# పట్టుదల కృషి ఉంటే విద్యకు పేదరికం అడ్డుకాదు




**ప్రజా దీవెన, కోదాడ :** పట్టణం లక్ష్మీపురం కాలనీ నివాసి షేక్ ,సమీనా గ్రూపు 2 పోటీ పరీక్షలలో సహాయ గణాంక అధికారిగా( ఎ ఎస్ ఓ) ఎంపికైన సందర్భంగా జమాతే ఇస్లామే కోదాడ ఆధ్వర్యంలో గురువారం సమీనాను మెమొంటో, శాలువాతో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ అధ్యక్షులు అబ్దుల్ రహీం పాల్గొని మాట్లాడినారు. పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే పేదరికం విద్యకు అడ్డు కాదని షేక్.సమీనా నిరూపించారని ప్రభుత్వ అధికారిగా పేద ప్రజలకు బాధ్యతాయుతంగా పనిచేస్తూ , నిజాయితీగా సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్ కె . ఖాజా మియా, ఎస్ కె .షఫీ, జబ్బార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జాబ్ మేళాపై కరపత్రాలు పంచుతు ప్రచారం



**ప్రజా దీవెన,కోదాడ :** అక్టోబర్ 25వ తారీకు.శనివారం హుజూర్ నగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో 200పైగా ప్రైవేట్ కంపెనీలు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న సందర్భంగా గురువారం కరపత్రాలను పంచుతూ పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ జాబ్ మేళా లో నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగఈ చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాకనాటి రాఘవరెడ్డి, నిరుద్యోగ యువకులు తుమ్మ బద్రీనాథ్, షేక్ మీరా, బి వినయ్ , షేక్ అమీర్, రాగం వెంకటేష్, సురభి నరేష్ తదితరులు పాల్గొన్నారు .

## విద్యుత్ ఘాతకానికి వ్యక్తి మృతి



**ప్రజా దీవెన, కోదాడ:** మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన షేక్ పెద్ద బోడయ్య (సైదులు) గురువారం విద్యుత్ ఘాతకానికి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది ఈ సందర్భంగా ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముకుందా పురం గ్రామంలో కరెంట్ షాక్ తగిలి బోడయ్య చిన్న వయసులో మరణించడం బాధాకరమని ఆయన మరణం వారి కుటుంబానికి తీరని లోటని తెలిపారు మృతుని కుటుంబాన్ని కి అన్నివే అండగా ఉండి ఆదుకుంటావని తెలిపారు ఈ కార్యక్రమంలో యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు,దాసరాజు లక్ష్మయ్య,పలువురు బంధువులు, మిత్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దళారులకు వడ్లు అమ్మి రైతులు మోసపోవద్దు

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రైతులకు సూచించారు. తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి, మాదాపూర్ గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను గురువారం కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్ల విక్రయంలో రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ వడ్లను అమ్మి అధిక లాభాలను పొందాలన్నారు. తక్కువ ధరకు దళారులకు వడ్లు అమ్మి మోసపోకుండా.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వడ్లు విక్రయించి మద్దతు ధర, బోనస్ పొంది అధిక లాభాలు ఆర్జించాలని కోరారు. అంతకుముందు వాసాలమర్రి గ్రామంలో ఎమ్మెల్యే అయిలయ్య మార్నింగ్ వాక్ చేశారు. గ్రామంలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయిలయ్య మాట్లాడుతూ.. వాసాలమర్రిని బంగారు వాసాలమర్రి చేస్తామని కేసీఆర్ చెప్పి గ్రామాన్ని ఆగం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కట్టించి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్యా మహేందర్ రెడ్డి, తహశీల్దార్ దేశ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మోహన్ బాబు నాయక్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

# గ్రామంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటా

## బిజెపి మండల నాయకులు గోలి లింగస్వామి



**ప్రజా దీవెన, మునుగోడు:** మునుగోడు నియోజకవర్గంలోని త మ గ్రామంలోని ప్రతి పేద కుటుంబా నికి నిరంతరం అండగా ఉంటానని మునుగోడు బిజెపి మండల నాయ కుడు గోలి లింగస్వామి అన్నారు. గురువారం మునుగోడు మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామంలో ఆయ న మాట్లాడుతూ ఇప్పటికె ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి తమ గ్రామంలో ఆర్థిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నాను స్పష్టం చేశారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకో వడంలో సంతృప్తిని వెలకట్టలేనిద ని అన్నారు. అందుకే నాలాంటి యు వకులంతా సేవారంగంపై అల వాటు పర్చుకోవాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలితాలతో ఎంతో సంతోషంగా ప్రజలందరూ ఉన్నారని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు.. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలకు సేవ చేసే వారిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేను అండగా ఉంటానని స్పష్టం చేశారు.

# ఫ్యూచర్ ఒలంపియన్స్‌లను తీర్చి దిద్దుతాం

## చిన్ననాటి నుండే క్రీడల పట్ల ఆస క్తి కలిగిద్దాం

## స్పోర్ట్స్‌అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి




**ప్రజా దీవెన, హైదరాబాద్:** భావి ఛాంపియన్లను తీర్చిదిద్దాలంటే చి న్ననాటి నుండే క్రీడల్లో ఆసక్తి కలిగి న వారిని గుర్తించి ప్రోత్సహించాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి అన్నారు.ఫ్యూచర్ ఒలంపియ న్స్ ఆధ్వర్యంలో నవంబర్ 22 23 తేదీల్లో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో జరుగనున్న కిడ్స్ వింటర్ గేమ్స్ 2025 పోస్టర్ ను వి సి అండ్ ఎండి డాక్టర్ సోని బాల దేవి తో కలిసి

గురువారం ఆయన తన కార్యాల యంలో ఆవిష్కరించారు.సెల్ ఫోన్ గేమ్స్ కు బానిసలు అవుతున్న ప సిపిల్లలను క్రీడల పట్ల ఆసక్తి కలిగిం చి వారిని భావి ఛాంపియన్లుగా తీర్చిదిద్దడానికి ఫ్యూచర్ ఒలంపి యన్స్ సంస్థ కృషి చేయడం సంతో షకరమన్నారు.పసితనం నుండే క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఆరు నెలల పసిపాపల నుండి 6 సంవత్సరాల పిల్లల కోసం వివిధ కార్యక్రమాలు రూపొందించి పిల్లల్లో క్రీడా ఆసక్తి కలిగించడం సంతోషకర మని ఆయన అన్నారు. ఒలంపిక్ తరహా పోటీలను చిన్నపిల్లలకు అర్థమయ్యే విధంగా, వారికి ఆసక్తి కలిగిన క్రీడాంశం లో వారు రాణిం చేట్లుగా వివిధ దేశాల్లో ప్రాచూ ర్యంలో ఉన్న మాదిరిగా ఫ్యూచర్ ఒలంపియన్స్ సంస్థ ఆలోచనలు చేయడం పట్ల ఆయన నిర్వాహకు లను అభినందించారు. ఈ కార్య క్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూ టీ డైరెక్టర్లు చంద్రారెడ్డి ,రవీందర్ స్పెషల్ ఆఫీసర్ ఎస్ఎం భాష మరియు ఫ్యూచర్ ఒలంపియన్స్ ఫౌండర్ కే శివప్రసాద్ జనరల్ మేనేజర్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను కరపత్రం ఆవిష్కరణ



**ప్రజా దీవెన,కోదాడ:** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో, గురువారం జాబ్ మేళ కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూకోదాడ, హుజుర్నగర్ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అక్టోబర్ 25న రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలోశ నివారం

హుజూర్నగర్లో నిర్వహించబోయే జాబ్ మేళాను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, టీపీవో ఐజాజ్, విభాగాధిపతి రమేష్, రాయపూడి వెంకట నారాయణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కామిశెట్టి నరసింహ మరణం తీరని లోటు



**ప్రజా దీవెన నాంపల్లి :** శాలివాహన కుమ్మర సంఘం జిల్లా నాయకులు కామిశెట్టి నరసింహ మరణం నాంపల్లి పట్టణ కేంద్రానికి తీరని లోటనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య గౌడ్ అన్నారు ఆయన గురువారం రోజున నరసింహ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు నరసింహ కుమారుడు శ్రీకాంత్ కుమ్మర సంఘానికి సేవలందిస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొనాలని కోరుతూ కుటుంబ సభ్యులను ఓదార్చారు నరసింహ కుల సంఘంలో చురుకుగా పాల్గొని వ్యవసాయంపై మక్కువ కలిగి గోమాతల పెంపకంలో మంచి పేరు సంపాదించాడని అన్నారు నరసింహ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే వన్ ఫోర్ త్రీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామిశెట్టి యాదయ్య ,శాలివాహన కుమ్మర సంఘం మండల నాయకులు కామిశెట్టి నాగరాజు, మహిళ నాయకురాలు కామిశెట్టి నరసమ్మ తిరుమణి బక్కమ్మ చిలుకూరి లక్ష్మమ్మ , కామిశెట్టి సత్తమ్మ ,అండాలు తదితరులు పాల్గొన్నారు

# జాబ్ మేళ కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలన



**ప్రజా దీవెన, కోదాడ :** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలో ఇంటర్నేషనల్ పాఠశాల లో నిర్వహిస్తున్న జాబు మేళ కార్యక్రమం ఏర్పాట్లను టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి , జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ , జిల్లా ఎస్పీ నరసింహ, కాంగ్రెస్ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి ,కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వీణ రెడ్డి పోతు భాస్కర్ గురువారం పరిశీలించారు

# కోదాడ ప్రాంత నిరుద్యోగులకు జాబ్ మేళ గొప్ప సువర్ణఅవకాశం



**ప్రజా దీవెన, కోదాడ:** అక్టోబర్ 25వ తారీఖున హుజుర్ నగర్ పట్టణం లో పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఎస్ఎస్సిఎల్, డిఈఈటి సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర సాగునీటి శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యం లో నిర్వహించే మెగా జాబ్ మేళాను కోదాడ పట్టణ, కోదాడ నియోజకవర్గం మరియు ప్రక్క నియోజకవర్గాల నిరుద్యోగులు నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి డెలిగేట్, కోదాడబార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 - తారీకున శనివారం ఉదయం 8.30నుంచి సాయంత్రం 5.00గంటల వరకు. హుజూర్ నగర్ పట్టణంలోనీ పేర్లి ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ జాబ్ మేళకు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ విద్యార్థులు అర్హులని 18 నుంచి 40 సంవత్సరాల నిరుద్యోగులు https: డీటైల్స్.తెలంగాణ. gov.in సైట్ ఓపెన్ చేసి క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. నిరుద్యోగులు వచ్చేటప్పుడు రెండు పాస్ ఫోటోలు, ఐదు సెట్లు రెస్యూమ్ తీసుకొని రాగలరు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సిరీస్ కోల్పోయిన టీమిండియా

### భారత్‌పై ఆస్ట్రేలియా విజయం
### సిరీస్ వశం చేసుకున్న ఆసీస్
### ఆదుకున్న రోహిత్, అయ్యర్!
### మరోసారి విఫలమైన కోహ్లి



ఆస్ట్రేలియా పర్యటనలో భారత్?కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్?లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్?ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో? 1 వికెట్ పడగొట్టాడు. తాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్?ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్? మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్?లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్?కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ మ్యాచ్?లనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు చేసిన సూచనలు పట్టించుకోకుండా సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగిన గంభీర్ తగిన మూల్యం చెల్లించుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసిస్తే.. భారత స్పిన్ ఆల్‌రౌండర్లు మూడు వికెట్లు మాత్రమే పడగొట్టారు. కుల్దీప్ యాదవ్ ఉండి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోయాడు. ఇది కూడా భారత ఓటమికి కారణమైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. విరాట్ కోహ్లీ(0) మరోసారి తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసి గెలుపొందింది. మాథ్యూ షార్ట్(78 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 74), కూపర్ కన్నోల్లీ(51 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వరుసగా రెండు పరాజయాలు ఎదుర్కోవడంతో పాటు తొలి సిరీస్‌ను కోల్పోయాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా 265 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన బ్యాటింగ్‌తో చెలరేగాడు. హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని జంపా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి(8) నిరాశపర్చగా.. అర్ష్‌దీప్ సింగ్ సాయంతో హర్షిత్ రాణా జట్టు స్కోర్‌ను 250 ధాటించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించాడు. మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డే సిరీస్‌లో భారత్ 264 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో భయంకరంగా కనిపించింది, ముఖ్యంగా ఈ పర్యటనకు చాలా విరామం తర్వాత రోహిత్ శర్మ మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాడు. రాణించాల్సిన విరాట్ కోహ్లీ, గిల్ ఫెయిల్ అయినా రోహిత్ శర్మ-శ్రేయస్ అయ్యర్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచిన తర్వాత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే స్కోరు బోర్డుపై పరుగులు లేవని కెప్టెన్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ పరుగులు చేయకుండానే వెనుదగిరిగాడు. కానీ రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. స్థిరమైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు, శ్రేయస్ 77 బంతుల్లో 61 పరుగులు చేశారు. అయితే వారు ఔటైన తర్వాత, వికెట్లు చాలా త్వరత్వరగా పడిపోయాయి. డెత్ ఓవర్లలో హర్షిత్ రాణా,అక్షర్ పటేల్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 264 పరుగులకు చేర్చారు. రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకోవాలనే కసి భారత బౌలర్లలో ఏ కోశాన కనిపించలేదు. ప్రారంభం నుంచి బ్యాటర్లను నియంత్రించలేకపోయారు. ఆఖరులో సత్తా చాటినా కానీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలా రెండేసి వికెట్లు తీయగా.. తెలంగాణ పోరడు మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌ను కోల్పోయిన భారత్‌ను సిరీస్‌ను కూడా చేజార్చుకుంది. ఎల్లుండి జరగనున్న మూడో వన్డేలో విజయం సాధిస్తే పరువు నిలబెట్టుకున్నట్టు ఉంటుంది. మరి టీమిండయా ఏం చేస్తుందో వేచి చూడాలి.

## కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమి

### టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా వైఫల్యం కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టీమిండియా ఓటమిపాలైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆసీస్ 2 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. అయితే కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమిపాలయ్యామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. మ్యాచ్ అనంతరం అధికార బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. టాస్ ఓడిపోవడం పెద్దగా ప్రభావం చూపలేదన్నాడు. మేం పోరాడే లక్ష్యాన్నే నమోదు చేశాం. కానీ కీలక క్యాచ్‌లు వదిలేస్తే ఎంత పెద్ద లక్ష్యం ఉన్నా కాపాడుకోలేం. తొలి మ్యాచ్‌లో టాస్ గెలవడం కీలకం. కానీ ఈ మ్యాచ్‌లో టాస్ అంత కీలకం కాదు. ఎందుకంటే ఇరు జట్లు 50 ఓవర్లు ఆడాయి. 15-20 ఓవర్ల తర్వాత వికెట్ సెటిల్ అయ్యింది. రోహిత్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. సుదీర్ఘ విరామం తర్వాత వచ్చి ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం అంత సులువు కాదు. మ్యాచ్ ఆరంభంలో పిచ్ బ్యాటింగ్‌కు సవాలుగా ఉంది. కానీ రోహిత్ అద్భుతంగా ఆడాడు. నా అభిప్రాయం ప్రకారం అతను పెద్ద ఇన్నింగ్స్‌ను చేజార్చుకున్నాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా మూడు కీలక క్యాచ్‌లు నేలపాలు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో 24 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మాథ్యూ షార్ట్ ఇచ్చిన క్యాచ్‌ను అక్షర్ పటేల్ నేలపాలు చేశాడు. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో సిరాజ్ క్యాచ్ నేలపాలు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను నితీష్ కుమార్ రెడ్డి వదిలేసాడు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఫలితం మరోలా ఉండేది. రెండు అవకాశాలతో మాథ్యూ షార్ట్ చెలరేగాడు. 74 పరుగులతో భారత్ పతనాన్ని శాసించాడు.



## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ!



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టుపై 1000లి పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ తర్వాత విరాట్ కోహ్లీ(802), సచిన్ టెండూల్కర్ (740), మహేంద్ర సింగ్ ధోనీ(684), శిఖర్ ధావన్(517) ఉన్నారు. కాగా రోహిత్ ఇప్పటి వరకు 275 వన్డేల్లో 11,184లి పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలతో పాటు 59 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 264. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఒకే ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(9)తో పాటు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(0) వెనుదిరిగాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న కండిషన్స్‌పై ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తడబడ్డారు. ఆచితూచి ఆసీస్ బౌలర్లను ఎదుర్కొన్నారు. 7వ ఓవర్ తొలి బంతికి శుభ్‌మన్ గిల్(9)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన గ్జేవియర్ బార్ట్‌లెట్.. ఐదో బంతికి విరాట్ కోహ్లీని వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో 17 పరుగులకే టీమిండియా రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 118 పరుగులు భాగస్వామ్యానికి తెరపడింది. ఇక తన 17 ఏళ్ల వన్డే క్రికెట్‌లోనే విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం ఇదే తొలిసారి. సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ కోహ్లీ డకౌట్ అయిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో క్యాచ్ ఔట్ అయిన కోహ్లీ.. తాజా మ్యాచ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు.

## విరాట్ ఖాతాలోకి చెత్త రికార్డ్



ఆస్ట్రేలియా సిరీస్‌లో భారీ అంచనాల నడుమ రీ ఎంట్రీ ఇచ్చిన టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి విఫలమయ్యాడు. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 17 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో విరాట్ తన సుదీర్ఘ కెరీర్?లో అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అదేంటంటే ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన విరాట్ పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో ఫెయిల్ అయ్యాడు. ఆ మ్యాచ్‌లో 8 బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే ఔట్ అయ్యాడు. ఇక రెండో వన్డేలోనైనా ఆకట్టుకుంటాడని అందరూ ఆశించారు. కానీ ఆడిలైడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో విరాట్ నిరాశ పర్చాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9) స్వల్ప స్కోరుకే వెనుదిరగడంతో, జట్టు స్కోర్ 17 పరుగుల వద్ద బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆసీస్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్ వేసిన ఆరో ఓవర్లోనే భారత్?కు రెండు షాక్‌లు తగిలాయి. తొలి బంతికి గిల్ ఔట్ కాగా, ఆరో బాల్‌కు విరాట్ పెవిలియన్‌కు చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన నిమిషాల్లోనే కోహ్లీ ఔట్ అయ్యాడు. జేవియర్ వేసిన ఆరో ఓవర్ ఐదో బంతికి విరాట్ పరుగులేమీ చేయకుండానే LBWగా విరాట్ ఔట్ అయ్యాడు. దీంతో అభిమానులు మరోసారి నిరాశ చెందారు. కాగా, విరాట్ 2008లో అరంగేట్రం చేశాడు. 17ఏళ్ల కెరీర్‌లో ఇప్పటిదాకా 304 వన్డే మ్యాచ్‌ల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సుదీర్ఘ వన్డే కెరీర్‌లో వరుసగా డకౌట్ అవ్వడం మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇంతకుముందు 2021లో అహ్మదాబాద్?లో జరిగిన టెస్టులో, T20లో విరాట్ వరుసగా రెండుసార్లు డకౌట్‌గా నిలిచాడు. అయితే ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో డకౌట్ అవ్వడం ఇది విరాట్‌కు రెండోసారి. ఓవరాల్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో విరాట్‌కు ఇది 40వ డకౌట్. ఈ లిస్ట్‌లో భారత మాజీ బౌలర్ జహీర్ ఖాన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు అన్ని ఫార్మాట్లలో కలిపి 43సార్లు డకౌట్ అయ్యాడు. ఆస్ట్రేలియాలో అడిలైడ్ మైదానం విరాట్?కు అచ్చొచ్చిన గ్రౌండ్. ఈ గ్రౌండ్‌లో కోహ్లీ ఇప్పటిదాకా అత్యంత విజయవంతమైన విదేశీ బ్యాటర్‌గా ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ అడిలైడ్?లో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉండడం విశేషం. కానీ, ఈ మ్యాచ్‌తో అడిలైడ్ గ్రౌండ్?లో తొలి డకౌట్ నమోదు చేశాడు.




## శతక్కొట్టిన స్మృతి మంధాన, ప్రతికా రావల్

### అదిరే ఆటతో న్యూజిలాండ్‌పై ఘన విజయం.. ఐదోసారి సెమీస్‌లో టీమిండియా

హ్యాట్రిక్ ఓటములు.. సెమీస్ ఆశలు ఆవిరవుతున్నవేళ అందరిలో ఆందోళన.. గెలుపే శరణ్యం అయిన మ్యాచ్‌లో భారత జట్టు పంజా విసిరింది. బ్యాటింగ్. బౌలింగ్. ఫీల్డింగ్ విభాగాల్లో అదరగొట్టింది. ఓపెనర్లు ప్రతీకా రావల్(122), స్మృతి మంధాన(109)లు శతకాలతో కదం తొక్కగా.. సమిష్టిగా రాణించి న్యూజిలాండ్ బ్యాటర్లకు కళ్లెం వేసింది. 325 పరుగుల ఛేదనలో ప్రత్యర్థిని కట్టడి చేసి ..డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 53 పరుగుల తేడాతో గెలుపొంది ఐదోసారి సెమీస్‌కు దూసుకెళ్లింది.

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో ఫేవరెట్ భారత జట్టు.. అదిరే విజయంతో సెమీస్‌లో అడుపెట్టింది. వరుసగా మూడు ఓటముల నుంచి తేరుకున్న టీమిండియా.. భారీ స్కోర్‌తో న్యూజిలాండ్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. వర్షం అంతరాయంతో వైట్ ఫెర్న్ లక్ష్యాన్ని 44 ఓవర్లలో 325 పరుగులుగా నిర్దేశించారు. బ్యాటర్ల విధ్వంసంతో న్యూజిలాండ్‌కు భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్ వికెట్ల వేట మొదలెట్టింది. యువ పేసర్ క్రాంతి గౌడ్ తన తొలి ఓవర్లోనే వికెట్ అందించింది. పెద్ద షాట్ ఆడే తొందరలో కివీస్ ఓపెనర్ సుజీ బేట్స్(1) బంతిని గాల్లోకి లేపింది. కవర్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ప్రతీక రావల్ ఒడుపుగా క్యాచ్ అందుకోగా.. ఒక్క పరుగు వద్దే వైట్ ఫెర్న్ తొలి వికెట్ కోల్పోయింది. అనంతరం అమేలియా కేర్ (45 ).. జార్జియా పిమ్మర్(30)లు ఆచితూచి ఆడారు. రేణుకా సింగ్ వేసిన 8వ ఓవర్లో ప్లిమ్మర్ రెండు, కేర్ ఒక ఫోర్ బాదారు.

ఆ తర్వాత స్నేహ్ రానా ఓవర్లో సిక్సర్ కొట్టిన ప్లిమ్మర్ చివరకు రేణుక ఓవర్లో క్లీన్ బౌల్డ్ అయింది. క్రీజులోకి వస్తూనే బౌండరీతో ఖాతా తెరిచిన కెప్టెన్ సోఫీ డెవినె(4) సైతం రేణుకా ఓవర్లో బౌల్డ్ కావడంతో కివీస్ కష్టాల్లో పడింది. అమేలియా, బ్రూక్ హల్లిడే(81)లు విలువైన రన్స్ జోడించి స్కోర్ వంద దాటించారు. రానా ఓవర్లో మంధాన స్టన్నింగ్ క్యాచ్‌తో అమేలియా ఔటయ్యింది. మల్లిడే పట్టుదలగా ఆడిన . స్వీప్, పవర్‌ఫుల్ షాట్లతో చెలరేగి అర్ధ శతకంతో మెరసింది. ఆరో వికెట్‌కు ఇసబెల్లా గేజ్(65 నాఔట్)తో కలిసి 72 రన్స్ రాబట్టిన ఆమెను శ్రీచరణి పెవిలియన్ పంపింది. అయినా కూడా ఇస్ కేర్(18), గేజ్ ధనాధన్ ఆడుతూ స్కోర్ 260 దాటించారు. చివరి బంతికి రోస్‌మెరీ(1) ఔట్ కావడంతో 53 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా సెమీస్‌లో అడుపెట్టింది.



## గ్రీన్ శారీలో మెహరీన్ మెరుపులు

టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాధ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆఫర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్‌కల్



టాలీవుడ్ దర్శకుడు మారుతి–గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రాజాసాబ్. హార్రర్ కామెడీ జోనర్‌లో పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజాసాబ్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. కారు రూఫ్‌టాప్‌పై స్టైలిష్‌గా కూర్చున్న రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్ కమ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇప్పటికే రాజాసాబ్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా.. కామెడీ, లవ్, రొమాన్స్, హార్రర్ లాంటి ఎలిమెంట్స్‌తో మారుతి మార్క్ కామెడీ టచ్‌తో సినిమా ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. మేకర్స్ చాలా రోజుల క్రితం రాజాసాబ్ గ్లింప్స్ లాంచ్ చేశారని తెలిసిందే. గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

## బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్ అందాల ఆరబోత

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయ మైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.







## రాశీకన్నా భర్త ఏడాదికి ఎంత సంపాదించాలో ఎలుసా..?

తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాశీ ఖన్నా. తెలుగులో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాశీ.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఢిల్లీకి చెందిన ఈ అమ్మడు.. చిన్నప్పటి నుంచి ఆఫీసర్ కావాలనుకుంది. అందుకే చదువుల్లో ముందుండేది. అయితే అనుకోకుండా సినీరంగం వైపు అడుగులు వేసింది. మొదట్లో చిన్న చిన్న ప్రకటనలు చేసిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. 2013లో మద్రాస్ కేఫ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళంలో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్ మారిపోయింది. జిల్, మనం, జోరు, శివమ్, బెంగాల్ టైగర్, సుప్రీమ్, జై లవ కుశ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా వరుస సినిమాలతో దక్షిణాదిలో చక్రం తిప్పిన ఈ బ్యూటీ.. ఇప్పుడు హిందీ సినిమాలపై ఫోకస్ పెట్టింది. కొన్నాళ్లుగా హిందీలో వరుస సినిమాల్లో నటిస్తుంది. చాలా కాలం తర్వాత ఇటీవలే తెలుసు కదా సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. దీపావళి పండగ సందర్భంగా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా బుల్లితెరపై ఓ షోలో పాల్గొన్న రాశీ ఖన్నా.. తనకు కాబోయే భర్త గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తెలుసు కదా సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ షోలో శ్రీనిధి శెట్టితో కలిసి పాల్గొంది రాశీ ఖన్నా. ఈ క్రమంలోనే మీకు కాబోయే భర్త ఎలా ఉండాలి ? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అని అడగ్గా.. ఇద్దరు హీరోయిన్స్ బోర్డు పై రాసి చూపించారు. ఇందులో రాశీ తన కాబోయే భర్త గురించి రాసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. తన కాబోయే భర్త వయసు 35 నుంచి 38 ఏళ్ల మధ్య ఉండాలని.. హైట్ 5 అడుగుల 9 అంగుళాల నుంచి 6 అడుగుల 3 అంగుళాల మధ్య ఉండాలని రాసింది. అలాగే బరువు 85 కేజీలు ఉండాలని..ఆస్తులు పెద్దగా ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది. యాక్టర్ కానీ, డాక్టర్ గానీ అయితే ఓకే అని.. ముఖ్యంగా ఏడాదికి కోటి రూపాయల శాలరీ ఉండాలని చెప్పడంతో అందరూ షాకయ్యారు. ప్రస్తుతం రాశీ రాసిన కామెంట్స్ చక్కర్లు కొడుతున్నాయి.



## రెడ్‌కలర్ డ్రెస్‌లో మెరిసిన శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమా హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సంద%స% తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా సినిమాలు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా సినిమాలు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 సినిమాలో కిసక్కీ డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA